COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 7 ఏప్రిల్, 2023.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : సమగ్ర కులగణన జరిపించాలని కోరుతూ...**

**అయ్యా!**

2021లో జరగాల్సిన జనాభా సేకరణ కార్యక్రమం కరోనా కారణంగా ఇప్పటి వరకు జరగలేదు. 2023 అక్టోబరు నుండి మొదలవుతుందని రిజిస్ట్రార్ జనరల్ ప్రకటించారు. గత దశాబ్ద కాలంలో జనాభా పొందికలో అనేక మార్పులు వచ్చాయి. సంక్షేమ కార్యక్రమాలు మొదలుకొని సామాజిక అంశాలపై నిర్ణయాల వరకు ఏ నిర్ణయం తీసుకోవలన్నా జనాభా లెక్కలే ప్రామాణికం. ఈ రోజు దేశంలో కులాలచుట్టూ అనేక వివాదాలొస్తున్నాయి. వీటిని ఒక శాస్త్రీయ పద్ధతిలో పరిష్కరించాలంటే కులగణన అవసరం. అలాగే కులాలమధ్య ఉన్న అసమానతల నిర్మూలనకు, అణగారిన కులాల అభ్యున్నతికి, ఆయా కులాల సామాజిక, ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వాలకు సరైన అంచనా ఉండాలి. కులాల వారీ లెక్కలు లేకుండా ఇది సాధ్యం కాదు. ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీ లెక్కల సేకరణ జరుగుతోంది. కానీ వెనకబడిన తరగతులకు లెక్కలు లేవు. ఆయా కులాల దామాషా అర్థం కావాలంటే లెక్కలు అవసరం. దానికి కులగణన తప్పనిసరి. 1931 తరువాత కులాలవారీ జనాభా లెక్కల సేకరణ జరగలేదు. 2011లో చేసినప్పటికీ తర్వాత వచ్చిన బిజెపి ప్రభుత్వం ఆ లెక్కల్ని తొక్కిపెట్టింది. అత్యంత ఆవశ్యకమైన కులగణను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తిరస్కరిస్తున్నది. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌ల హిందూత్వ ప్రాజెక్టులో భాగంగా అగ్రకుల ఆధిపత్యాన్ని దేశంపై రుద్దడానికి మనుధర్మశాస్త్రాన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నది. ప్రజాస్వామ్య చైతన్యంలోనుండి వివిధ అణగారిన కులాల్లో వస్తున్న కోర్కెలను అంగీకరించకుండా అణగదొక్కుతున్నది. న్యాయంగా అత్యంత వెనకబడిన తరగతులకు రావాల్సిన వాటా నిధులు రావడం లేదు. రిజర్వేషన్లు అమలు కావడం లేదు. అనేక నిర్ణయాలు వివాదాల్లో చిక్కుకొని వాటి అమలే ఆగిపోతోంది. లేదా ఆలస్యమవుతున్నాయి. అందువల్ల కేంద్ర ప్రభుత్వంపై మన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి కులగణన జరిగేటట్లు చూడాలి.

2021 నవంబర్ 23న మన రాష్ట్ర అసెంబ్లీ కూడా కులగణన జరపాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. బీహార్, ఒరిస్సా ప్రభుత్వాలు మరొక అడుగు ముందుకు వేసి తమ ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే కులగణన చేపట్టాయి. మీరు వ్యక్తిగతంగా శ్రద్ధపెట్టి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కులగణన జరిగేట్లుగా చూడాలి. లేదా ఈ అంశానికున్న ప్రాధాన్యత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమైనా అందుకు చొరవ తీసుకొని కులగణనకు పూనుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి